ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 28.06.2024 సమయం: 13-10 గంటలు

ముఖ్యాంశాలు

1) నీట్ అంశంపై ప్రతిపక్షాల నిరసనల మధ్య లోక్ సభ సోమవారానికి వాయిదా పడింది.

2)మాజీ ప్రధానమంత్రి , భారతరత్న PV నరసింహారావు 103వ జయంతి సందర్భంగా ప్రముఖులు. రాష్ట్ర ప్రజలు పీవీ కి ఘనంగా నివాళులర్పిస్తున్నారు.

3) మెదక్ జిల్లా జాతీయ రహదారిపై ఈ ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురు మరణించారు.

4) రాష్ట్రంలో రాగల నాలుగు రోజులలో పలు చోట్ల తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు , మరి కొన్నిచోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

**<u>నీట్</u>**

నీట్ అంశంపై ప్రతిపక్షాల నిరసనల మధ్య లోక్ సభ ఈరోజు వాయిదా పడింది. ఉదయం సభ సమావేశమైన అనంతరం నీట్ అంశంపై చర్చను చేపట్టాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేసి , సభా కార్యకలాపాలకు అంతరాయం కలిగించడంతో సభ మొదట 12 గంటల వరకు వాయిదా పడింది. తిరిగి 12 గంటలకు సమావేశమైన అనంతరం అదే అంశంపై ప్రతిపక్ష సభ్యులు చర్చను చేపట్టాలని పట్టుబట్టడంతో సభాపతి లోక్ సభ సోమవారానికి వాయిదా వేశారు.

**PV JAYANTHI**

మాజీ ప్రధానమంత్రి , భారత రత్న , బహుముఖ ప్రజ్ఞాశాలి PV నరసింహారావు 103 వ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రజలు ఆయనకు ఘనంగా శ్రద్ధాంజలి ఘటిస్తున్నారు. PV నరసింహారావు చేసిన సేవలను పార్టీలకు అతీతంగా గుర్తు చేసుకుంటున్నారు. హైదరాబాద్

నెక్లెస్ రోడ్-పీవీ మార్గ్ లోని జ్ఞాన్ భూమిలో PV జయంతోత్సవాలు ఘనంగా జరిగాయి. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు , కుటుంబ సభ్యులు పాల్గొని PV స్ఫూర్తిని గుర్తు చేసుకుని పుష్పాంజలి ఘటించారు.

హైకోర్ట్ జడ్జి NV శ్రవన్ కుమార్, రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి , రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కరే వేణుగోపాల్ , బీసీ కమీషన్ చైర్మన్ కృష్ణ మోహన్ రావు , పీవీ కుమార్తె, శాసనమండలి సభ్యులు వాణి దేవి, కుమారుడు పీవీ ప్రభాకర్ రావు, మాజీ మంత్రి K తారకరామారావు, పలువురు ప్రజాప్రతినిధులు, GHMC కమిషనర్ ఆమ్రపాలికాటా, పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు.

మాజీ ముఖ్యమంత్రి, BRS అధినేత K చంద్రశేఖర రావు PV ని గుర్తు చేసుకుంటూ ఆయన సేవలను స్మరించుకున్నారు.

దేశ ప్రజలు ఆయన సేవలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని PV చరిత్రను NCERT పాఠ్యాంశాల్లో చేర్చాలని మాజీ మంత్రి కే తారక రామారావు కేంద్రాన్ని కోరారు.

PV కుమార్తె వాణిదేవి మాట్లాడుతూ , అపర చాణక్యుడిగా , అద్భుతమైన రాజకీయ నాయకుడిగా సమస్యలలో ఉన్న దేశాన్ని PV చక్కదిద్దగలిగారని అన్నారు. PV కి భారత రత్న ఇవ్వటం రాష్ట్రానికే గర్వకారణమని ఆమె అన్నారు.

కాగా, ప్రదేశ్ కాంగ్రెసు కార్యాలయం గాంధీ భవన్ లో PV నరసింహారావు జయంతీ వేడుకలు ఘనంగా జరిగాయి. పలువురు నాయకులు ఆయన చిత్రపటానికి పూల మాల వేసి శ్రాద్ధాంజలి ఘటించారు.

లంగాణ శాసన సభ ప్రాంగణంలో పీవీ చిత్రపటానికి తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పూలమాల వేసి నివాళి అర్పించారు. శాసన మండలి, శాసనసభ సభ్యులు పలువురు హాజరయ్యారు.

బహుభాష కోవిదుడు, మాజీ ప్రధాని, భారతరత్న పీవీ నరసింహారావు జయంతిని రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్లలో ఘనంగా నిర్వహించారు. గాంధీ చౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ

ఆధ్వర్యంలో పివి నరసింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు.

----MSL/PTC RJSRCL

**PV JAYANTHI MODI**

భారత రత్న , మాజీ ప్రధాని పీవీ నర్సింహారావుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నివాళులర్పించారు. దేశంలో ఆర్థిక సంస్కరణలు ప్రవేశ పెట్టిన పీవీ నర్సింహారావు నాయకత్వం, జ్ఞానం అమోఘమని సామాజిక మాధ్యమం ఎక్స్ ఖాతాలో ట్వీట్ చేశారు.

DESK

**TS GOV MEETS NCBN**

తెలంగాణ గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ఈ ఉదయం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మర్యాద పూర్వకంగా కలిశారు. విజయవాడ పర్యటనకు వెళ్లిన గవర్నర్ మొదట కనకదుర్గ అమ్మవారిని సందర్శించుకున్నారు. అనంతరం ఉండవల్లిలో చంద్రబాబునాయుడుతోసమావేశం అయ్యారు. ఈ సమావేశంలో తెలుగు రాష్ట్రాల మధ్య ఉన్న విభజన సమస్యలు, పెండింగ్ అంశాలపై ఇద్దరి మధ్య చర్చలు జరిగినట్లు సమాచారం. అంతకు ముందు గవర్నర్‌కు మంత్రి లోకేశ్ స్వాగతం పలికి మంగళగిరి చేనేత శాలువాతో సత్కరించారు.

CHVM /NE

MDK ROAD ACCIDENT

మెదక్ జిల్లా చేగుంట మండలం వడియారం బైపాస్ జాతీయ రహదారి వద్ద ఈ ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురు మరణించారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. 44వ నెంబర్ జాతీయ రహదారి వడియారం బైపాస్ వద్ద ముందు వెళ్తున్న లారీని వెనుక నుంచి వస్తున్న మరో లారీ వేగంగా ఢీ కొట్టట్టంతో ఈ ప్రమాదం జరిగింది. వెనుకలారీలో ప్రయాణం చేస్తున్న నలుగురు అక్కడి కక్కడే మరణించగా, తీవ్రంగా గాయపడ్డ మరో

నలుగురిని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పిటిసి, మెదక్

DAMODARA RAJA NARASIMHA

రాష్ట్రంలోని ప్రతి 30 కిలోమీటర్లకు ఒక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం ఉండేలా చర్యలు చేపట్టాలని వైద్యఆరోగ్య శాఖమంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. ఆయన నిన్న హైదరాబాద్ లో అన్ని జిల్లాల వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మెరుగైన వైద్య సేవల కోసం జిల్లా , ఏరియా ఆస్పత్రులు , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను అనుసంధానించాలని మంత్రి ఆదేశించారు. నిబంధనలు పాటించని ప్రైవేటు ఆస్పత్రుల లైసెన్సులను రద్దు చేయాలని రాజ నరసింహ సూచించారు.

DESK

NEW LAWS ASFBD

జులై 1 నుంచి దేశవ్యాప్తంగా అమలయ్యే నూతన చట్టాలపై ప్రతి ఒక్క పోలీస్ అధికారి అవగాహన కలిగి ఉండాలని ఆసిఫా బాద్ జిల్లా ఎస్పీ డివి. శ్రీనివాసరావు అన్నారు.ఈ రోజు ఆయన ఆసిఫాబాద్ లో పోలీసు సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ..... కొత్త చట్టాలైన భారతీయ న్యాయ సంహిత(బీఎన్ఎస్), భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (బీఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్యా అధినియం-2023 పూర్తి అవగాహన కలిగి ఉన్నపుడే సమర్ధవంతంగా విధులు నిర్వహించగలమని , కొత్త చట్టాలపై పూర్తి స్థాయిలో అవగాహన రావాలంటే ప్రతి ఒక్కరిలో నేర్చుకోవాలనే తపన ఉన్నప్పుడే సాధ్యం అవుతుందన్నారు.

PTC ASFBD

NLG CO OP BANK

నల్లగొండ జిల్లా సహకార బ్యాంకు  చైర్మన్‌పై అవిశ్వాసం తీర్మానం నెగ్గింది...  మొత్తం 19మంది డైరెక్టర్లలో అవిశ్వాసానికి మద్దతుగా    15ఓట్లు పడటం తో అవిశ్వాసం నేగ్గినట్లు ఎన్నికల అధికారి కిరణ్ కుమార్ ప్రకటించారు. ఈరోజు    జరిగిన ఓటింగ్ లో అవిశ్వాసానికి మద్దతుగా 15మంది ఓటు వేయడం తో అవిశ్వాసం నెగ్గినట్లు సహకార అధికారి కిరణ్ కుమార్ ప్రకటించారు.. కొత్త చైర్మన్ ఎన్నిక కు        నోటిఫికేషన్ విడుదల చేసి ఎంపిక చేస్తామని అధికారులు ప్రకటించారు..

PTC NLG

KRMNR  NEW LAWS

జూలై 1 నుండి అమలు చేసే కొత్త చట్టాలు    ఇప్పుడు భారత న్యాయ వ్యవస్థలో  మొత్తం 511 సెక్షన్లు ఉండగా కొత్తగా అమల్లోక రానున్న వాటిలో క్రమబద్దీకరించి 358 సెక్షన్లుగా మార్చి సులభతరం చేశారని కరీంనగర్ జిల్లా లీగల్ ఎయిడ్ కౌన్సిల్ తణుకు మహేష్    మా కరీంనగర్ విలేకరు  సంపత్ కుమార్ కు  తెలిపారు.

వాయిస్ బైట్

1) తనుకు మహేష్ ............................................... బైట్

(లీగల్ ఎయిడ్ కౌన్సిల్, కరీంనగర్ కోర్ట్ ,కరీంనగర్ )

PTC  KRMNR

WEATHER RAINS

పశ్చిమ మధ్య బంగాళాఖాతం ,  వాయవ్య బంగాళాఖాతంలో ఏర్పడిన   ఉపరితల ఆవర్తనం ప్రభావంతో  రాష్ట్రంలో రాగల నాలుగు రోజులు  కొన్ని చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు , మరికొన్నిచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్    వాతావరణ కేంద్రం తెలిపింది. రాష్ట్రంలో పలుచోట్ల  నిన్న వర్షాలు కురిసాయి. హైదరాబాద్ లో   ఓ మోస్తారు వర్షం కురిసింది.   ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్ జిల్లాల్లో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది రాష్ట్రంలో రుతుపవనాలు చురుకుగా కదులుతున్నాయి. రుతుపవనాల ప్రభావంతో రాగల రెండు రోజులు గ్రేటర్ లోని      పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

DESK

ASFBD RAINS

ఆసిఫాబాద్ జిల్లాలో గత కొద్ది రోజులుగా వర్షాలు కురవక పోవడంతో పత్తి విత్తనాలు నాటిన రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షం కోసం దేవుడికి పూజలు చేస్తున్నారు. ఈ క్రమంలో నిన్న రాత్రి జిల్లాలోని అన్ని మండలాల్లో వర్షం కురిసింది. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో సగటున 49 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది.

PTC ASFBD

MEDIGADDA FLOOD WATER

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని మేడిగడ్డ బ్యారేజ్ లోకి ప్రాణహిత వరద నీరు వచ్చి చేరుతోంది. బ్యారేజీలోకి 8 వేల 800 క్యూసెక్కుల ఇన్ ఫ్లో కొనసాగుతోంది. బ్యారేజ్ రక్షణ చర్యలో భాగంగా ఎన్.డీ.ఎస్.ఏ. ఆదేశాల మేరకు.. గ్రౌటింగ్ , సీ సీ బ్లాకుల పునరుద్ధరణ , షీట్ ఫైల్స్ అమరిక పూర్తయ్యింది. గేటు విడిభాగాలను తొలగించేశారు. మట్టి నమూనాల కోసం డ్రిల్లింగ్ మాత్రం ఇంకా కొనసాగుతోంది. కాగా.. వరద నీటి ఉధృతి పెరుగుతుండటంతో అధికారులు బ్యారేజి కి ఉన్న 85 గేట్లలో 84 గేట్లను ఎత్తి నీటిని కిందకు వదులుతున్నారు.

DESK

BRS KR SURESH REDDY

కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు సహకరించడం లేదని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత కేఆర్ సురేశ్‌రెడ్డి ఆరోపించారు. ఆయన నిన్న ఢిల్లీలో మాట్లాడుతూ.... రాష్ట్రానికి వేల కోట్ల రూపాయలు రావాల్సి ఉన్నప్పటికీ ఆ నిధులు మంజూరు చేయడం లేదని ఆరోపించారు . నిన్నటి రాష్ట్రపతి ప్రసంగంలో కొత్తదనమేమీ లేదని..... గత ప్రసంగంలో రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని చెప్పారని , అది నేటికీ అమలు కాలేదని , ఇలాంటివి ఎన్నో ఉన్నాయని సురేష్ రెడ్డి అన్నారు.

DESK

KONDA SUREKHA ON WGL
వరంగల్ను రెండో రాజధానిగా అభివృద్ధి చేయాలని ఉమ్మడి జిల్లా తరఫున ముఖ్యమంత్రి రేవంత్రె డ్డిని కోరతామని దేవాదాయ , అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. జిల్లాకు చెందిన మంత్రి సీతక్కతో సహా జిల్లాకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు అధికారులతో ఆమె నిన్న హనుమకొండ కలెక్టరేట్లో సమావేశమయ్యారు. జిల్లాలు , గ్రేటర్ పరిధిలోని సమస్యలు, అభివృద్ధి పనులు, పెండింగ్ ప్రాజెక్టులు, తదితర అంశాలపై వారు చర్చించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ... వరంగల్ నగర కొత్త మాస్టర్ ప్లావ్ గురించి ముఖ్యమంత్రికి వివరిస్తామని చెప్పారు.
DESK

SRD DHARANI
ధరణి, ప్రజావాణి దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేసి , పెండింగ్ లోఉన్న ధరఖాస్తులను ఆన్ లైన్ ఎంట్రీ చేయాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. ప్రజావాణి లో వివిధ శాఖలకు చెందినవి , రెవిన్యూ శాఖకి చెందినవి దరఖాస్తులు ఇంకా మిగిలివున్నాయని వాటిని వేగవంతంగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. పటాన్ చెరువు , ఆందోల్ , నారాయణఖేడ్ మండలాలలో ధరణి పెండింగ్ దరఖాస్తులు ఎక్కువగా ఉన్నాయని.. వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆమె అధికారులను ఆదేశించారు.
PTC SRD

PHONE TAPPING CASE BAIL
ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్టైన నిందితులు దాఖలు చేసుకున్న బెయిల్ పిటిషన్లను నాంపల్లి కోర్టు కొట్టేసింది. కేసులో అరెస్ట్ అయి 90 రోజుల్లా ఛార్జిషీట్ వేయకపోతే మ్యాండేటరీ/డిఫాల్ట్ బెయిల్ ఇవ్వచ్చని సుప్రీంకోర్టు ఇచ్చిన పలు తీర్పులు చెబుతున్నాయని నిందితుల తరఫు న్యాయవాదులు కోర్టులో ప్రస్తావించారు. ఇరు పక్షాల వాదనలు విన్న ధర్మాసనం ...... పోలీసుల వాదనలో ఏకీభవించి బెయిల్ పిటిషన్లను డిస్మిస్ చేసింది.
DESK

KALESWARAM COMMISSION

కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో అవకతవకతలపై ఏర్పాటు చేసిన న్యాయ విచారణ కమిషన్ గడువును పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కాళేశ్వరం ప్రాజెక్టు లోని మేడిగడ్డ , అన్నారం, సుందిళ్ల, బ్యారేజీలపై విచారణకు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో ప్రభుత్వం కమిషన్ ఏర్పాటు చేసిన కమిషన్ గడువు ఈనెలాఖరుకు పూర్తికానుండగా మరో రెండు నెలలు పొడిగించింది. ..... కాగా ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలపై ఇంత వరకు 60 మంది సీల్డ్ కవర్లలో అఫిడవిట్లు దాఖలు చేసినట్లు తెలిసింది.

DESK